# కొద్దికథలు

## తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు

ఇది లోకసామాన్యం, ఓరోజు సైకిలెక్కి బజారువెళ్లితే ఓచిన్న సంఘటన జరిగింది.

ఒక మునిపల్ ఉద్యోగి సైకిల్ లైసెన్సు రుసుము చెల్లించనివారి సైకిళ్ళను జప్తుజేసి జుల్మానా విధిస్తున్నాడు. దురదృష్టవశాత్తు నా సైకిల్‌కు లైసెన్సు రుసుము చెల్లించలేదు. నన్ను పిలచి, నా సైకిల్ రుసుముచెల్లించని దానికి కారణ మడుగుతూ జప్తుజేసి రసీదిస్తాను, డబ్బు (జుల్మానాతో సహా) చెల్లించి సైకిల్‌తీసి కెళ్ళుమన్నాడు.

ఎందుకో నాదృష్టి అతని సొంత సైకిల్ పైపడింది. దానిని పరికించిచూచా. దానికి లైసెన్సులేదు "ఏమయ్యా నీవుమాత్రం లైసెన్సు రుసుము చెల్లించ నవసరము లేదా? పాపం! ఆచట్టం మీకు వర్తించ లేదేమోలెండి!" అన్నాను. చుట్టూచేరిన వారందరూ నవ్వి హేళనచేస్తూ అతనిని తలోమాట అన్నారు.

పాపం! అతను వంచిన తల పైకెత్తనేలేదు. ఇదే సందుకదా అని నేను సైకిలెక్కి ఉడాయించేశా!!

అప్పాజి రామచంద్రయ్య.

* * *

## ధైర్యం

మా వూళ్ళో వెంకయ్య శెట్టిగారంటే లక్షకు అధికారి కాలానికి ఖర్మానికి గిట్టక, శెట్టిగార్కి ఒకరోజు మహా తీవ్రంగా ప్రారంభించింది 'కడుపులో నొప్పి', పెద్దవాండ్ల జబ్బులుకూడా పెద్దవిగానే వుంటాయి. డాక్టర్ల రాకపోకలకు తీరికలేకుండావుంది ఎన్నో మందులు. మాకులు. జరుగుతున్నాయి. కాని శెట్టిగారినొప్పి, 'నొప్పి' లాగేవుంది. ఆఖరుకు ఒక ఎం బి, బి. ఎస్ గారు ఒక ఎల్. ఎం పి గారువచ్చి పరీక్షించారు కాని వారి అభిప్రాయాలు, కలవలేదు. ఎం, బి. బి ఎస్ గారు, శెట్టిగారి కడుపులో 'ట్యూమర్' అన్నారు, కాని ఎల్. ఎం పి గారు 'లివర్' అన్నారు, యిలాగా వాదనలోకిదిగారు ఆఖరికి ఒక నిర్ణయానికొచ్చి, సరే, యిప్పుడు, మన అభిప్రాయాలు కలియకపోయినా రేపు పొట్టకోసిచూస్తే తెలీదా? అని వాదించుకున్నారు యిద్దరు డాక్టర్లూనూ, ఇది విన్న శెట్టిగారి, ధైర్యం వేరె చెప్పాలా నాలుగురోజులు, బతకవలసిన జీవుడు ఆరాత్రిని ష్క్రమించాడు, ధైర్యం అంటే అది కదా?

టి హనుమంతరావు,

* * *

## "తారుడబ్బా"

రామన్ ఒక సీనియర్ ఇంటర్మీడియేట్ విద్యార్థి. కాలేజీలో చదువుకుంటూ ఒకరింట్లో వసతి నేర్పరుచుకొన్నాడు. వయసువాడు కనుక ఒకనాడు రామన్‌బుద్ధి చలించినది. ఆ యింట్లోగల లక్ష్మి అనే పనిమనిషిపై మోజు కలిగింది. ఆ మనిషి అందకత్తె కాకపోయినా చింత లేదనుకొన్నాడు. ఆ నాటిరాత్రి సర్వవిధముల ప్రయత్నించినాడు కాని విఫలమైనాడు. మర్నాడు ఉదయం ఆ పనిమనిషి స్నానపుగదిలో నుండగా రామన్ తొందరపడి లోపల కెళ్ళి తలుపు గొళ్ళెమువేశాడు. పాపం రామన్ దురదృష్టానికి తగ్గట్లు అచ్చట నొక తారు డబ్బాయుంది. వెంటనే లక్ష్మి ఆ డబ్బానెత్తి రాముని తలపైపోసినది పాపం! రాముడు భూతాకారం పొందాడు. ఇంకేం కావాలి రామునికి?

క్రిష్ణమూర్తి.

* * *

## అసలుసంగతి

మా సహాధ్యాయు లందర్లోనూ మూర్తి చాలా అదృష్టవంతుడని చెప్పాలి. యెందుచేత నంటె భోగభాగ్యాలతోపాటు అతనికి దేవుడు కళారాధన, ప్రావీణ్యతకూడా ప్రసాదించాడు. కాని అతనిలో కొన్ని సమయాల్లో పొడసూపే విషాద చిహ్నాలకి అర్థం గ్రహించలేకపోయేవాళ్ళం. యెందరెన్ని సార్లడిగినా చెప్పేవాడు కాదు.

ఒకరోజున మా యింట్లో బారసాలకి